క్లుప్తంగా

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న సైదులు

ముదిగొండ: ముదిగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సైదులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని రికార్డులను, ఫార్మసీ, ల్యాబ్ పరిశీలించి సిబ్బందిని సమయ పాలన పాటించాలన్నారు. మందులన్నీ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మధుసూదన్‌రావు, ఫార్మసిస్ట్ సత్యావతి, స్టాఫ్‌నర్సు నాగరాజుకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ గ్రామసభలు

సత్తుపల్లిరూరల్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులపై సోమవారం సత్తుపల్లి మండలంలోని గంగారం, బేతుపల్లి, కిష్టాపురం, యాతాలకుంట, తాళ్లమడ, రేజర్ల గ్రామాలలో సోషల్ ఆడిట్ గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చిన్ననాగేశ్వరరావు, ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఏపీఓ బాబురావు, సిబ్బంది పాల్గొన్నారు.

వాసవీక్లబ్ బెస్ట్ చైర్‌పర్సన్‌గా లక్ష్మీసింధూర



అవార్డు అందుకుంటున్న లక్ష్మీసింధూర

మధిర: వాసవీక్లబ్ మధిర జోన్ బెస్ట్ చైర్ పర్సన్‌గా మధిరకు చెందిన గుండా లక్ష్మీ సింధూర ఎంపికైంది. మధురైలో ఈనెల 14న జరిగిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సమ్మిట్‌లో ఆమె ప్రెసిడెంట్ కె.రవిచంద్రన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా లక్ష్మీసింధూర మాట్లాడుతూ.. తనకు సహకరించిన మధిర, వైరా, ఎర్రుపాలెం సభ్యులలకు తెలిపారు. త్వరలోనే ఆర్యవైశ్యుల్లో చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు, వారి పిల్లలకు విద్యా రుణాలు ఇవ్వనున్నామని వెల్లడించారు.

సర్వశిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

వేంసూరు: సమగ్ర శిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ), కేజీబీవీ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం వేంసూరులో నిర్వహించిన ఆ శాఖ మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేజీబీవీ ఉపాధ్యాయులను, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను టైంస్కేల్ పై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, ప్రధాన్య కార్యదర్శి శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ అందజేత

చింతకాని: మండలంలోని నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 1990–93 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కలర్ జిరాక్స్ ప్రింటర్‌ను సోమవారం బహుకరించారు. దీంతో వారిని పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఫణిరాజు, శ్రీను, బాబు, ఎల్లేశ్వరరావు, కృష్ణమోహన్, దుర్గారావు, సుధీర్, వెంకటేశ్వర్లు, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్‌-2 పరీక్ష

కొణిజర్ల: గ్రూప్‌–2 పరీక్ష సోమవారం కొణిజర్ల మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 7 సెంటర్లలో 2,376 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా ఉదయం పరీక్షకు 1,249 మంది హాజరు కాగా.. 1,127 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 1,247 మంది హాజరు కాగా.. 1,129మంది హాజరు కాలేదు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

గ్రామ మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

చింతకాని: మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేశారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న వారిని అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

వంగూరి సేవలు మరువలేనివి

తల్లాడ: మండలంలోని నూతనకల్ గ్రామ సీపీఎం సీనియర్ సభ్యుడు వంగూరి మోసయ్య సేవలు మరువలేనివని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం నూతనకల్ గ్రామంలో శాఖా కార్యదర్శి శ్రీను అధ్యక్షతన నిర్వహించిన మోసయ్య సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, రామలింగేశ్వరరావు, నరేష్, లోకేశ్వరరావు పాల్గొన్నారు.

డబుల్ 'బ్యాడ్'రూం !



ప్రమాదకరంగా మారిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు

అధ్వానంగా మారిన నివాసాలు
- ఊడుతున్న స్లాబ్ పై పెచ్చులు.. బయటపడుతున్న చువ్వలు
- అసౌకర్యాల నడుమ నివాసం..
- ఇబ్బందుల్లో లబ్ధిదారులు

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో ఇచ్చిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు ప్రమాదకరంగా మారాయి. నాడు అర్హులైన 20మంది పేదలకు డబుల్ ఇళ్లను పంపిణీ చేశారు. కానీ.. కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో స్లాబ్ పై పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. దీంతో ఆ ఇంట్లో నివాసముంటున్న ప్రజలు ఎప్పుడు ఎం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు.

సమస్యల నుడుమ నివాసం..

పునాదులతో పాటు గోడలకు పగుళ్లు సంభవించి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి. గ్రామం చివరన ఉన్న డబుల్ ఇళ్లకు రోడ్డు సౌకర్యం, డ్రెయినేజీ వ్యవస్థ లేదు. దీంతో వర్షం వచ్చినప్పుడు నీళ్లు ఇళ్లల్లోకి చేరుతుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇన్ని సమస్యల నడుమ లబ్ధిదారులు నివాసముండాల్సిన పరిస్థితి దాపురించింది.



పెచ్చులు ఊడి తేలిన చువ్వలు

పేరుకే డబుల్ ఇళ్లు..

ఇక్కడ నివసిస్తున్న ప్రజలు పేరుకే డబుల్ ఇళ్లు.. మొత్తం సమస్యలే అంటున్నారు. దినదిన గండంగా గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది ఇళ్లకు తాళాలు వేసి మరీ.. వేరే ప్రాంతంల్లో అద్దెకు ఉంటున్నారు. ఇటీవల ఓ ఇంటికి సంబంధించి స్లాబ్ పై పెచ్చులు ఊడి కింద పడింది. ఆ సమయంలో ఇంటిలో ఎవ్వరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి డబుల్ ఇళ్లకు మరమ్మతులు చేయించడంతో పాటు కనీస సౌకర్యాలను కల్పించాలని బాధిత ప్రజలు వేడుకుంటున్నారు.

స్లాబ్ పెచ్చు కింద పడింది..



స్లాబ్ పెచ్చు ఊడి కింద పడింది. ఆ సమయంలో మేము లేకపోవడం వలన ప్రమాదం తప్పింది. నాసీరక నిర్మాణాల వలన అనతికాలంలోనే ఇళ్లు దెబ్బతిన్నాయి. ఇంటిలో ఉండాలంటే భయం వేస్తుంది.

– చితిరాల సుహాసిని, రావినూతల

కనీస సౌకర్యాలు కల్పించాలి..



తాము నివాసముంటున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో కనీస సౌకర్యాలను కల్పించాలి. వర్షం వస్తే ఇళ్లల్లోకి నీళ్లు చేరుతుంది. సైడ్ డ్రెయిన్లు లేకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. రోడ్డు వేయాలి. బాదలతోనే కాలం గడుపుతున్నాం.

– పుచ్చకాయల లీలమ్మ, రావినూతల

తాళాలు వేసి వెళ్తున్నారు..



కొందు ఇళ్లలో ఉండలేక తాళాలు వేసి వెళ్తున్నారు. కూలిపోయే ఇళ్లల్లో గతిలేక ఉంటున్నాం. నాడు ప్రభుత్వం మంచిగా ఇళ్లు కట్టి ఇస్తే మాకు ఈ బాదలు తప్పేవి. అనాలోచితంగా, ఇష్టారాజ్యంగా కట్టి ఇచ్చిన ఇళ్ల వలన బాదలు తప్ప సంతోషం లేదు.

– బాణాల బుజ్జి, రావినూతల

తల్లిదండ్రులే పిల్లలకు తొలిగురువులు

- మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్
- సత్తుపల్లిలో అమ్మకు వందనం కార్యక్రమం

సత్తుపల్లిటౌన్: క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యత ఎంతో ముఖ్యమని తెలియచేస్తూ సత్తుపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం అమ్మ, నాన్నలకు వందనం కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు. పిల్లలతో ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు ప్రవర్తించాల్సిన తీరుతెన్నులు, ఉపాధ్యాయుల పాత్రను పలువురు వక్తలు వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులను విద్యార్థులు ప్రధాన ద్వారం వద్ద నుంచే స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థులకు ఇంగ్లీష్ పట్ల ఉన్న పట్టును తెలియ చేస్తూ ఒక తరగతిగదిలో విద్యార్థినులు కలిసిమెలిసి ఉండే విధానం అంశం పై.. స్టూడెంట్స్ ప్రదర్శించిన స్కిప్ట్ అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా తరగతుల వారీగా పిల్ల



తల్లిదండ్రుల సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, ఏఎంసీ చైర్మన్ ఆనంద్

ల తల్లిదండ్రులను వేదికపైకి ఆహ్వానించి పిల్లలతో పాదాలకు పాలాభిషేకం చేసి శాలువాతో సత్కరించి తల్లిదండ్రుల దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఏఎంసీ చైర్మన్ దోమా ఆనంద్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులే పిల్లలకు తొలి గురువు అని బాధ్యత వ్యవహరిస్తూ పిల్లలను గమనిస్తూ సక్రమ మార్గంలో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎంఓ రవికుమార్, ఎంఈఓ నక్కా రాజేశ్వరారవు, హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడి



మధిర: అయ్యప్ప మాలధారులతో మల్లు నందిని

మధిర: మండలంలోని నిధానపురం గ్రామంలో సోమవారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో అయ్యప్ప భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరువూరు మూర్తి గురు స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఇరుముడి కార్యక్రమంలో 23మందికి ఇరుముడులు కట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని పాల్గొని.. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర మున్సిపల్ కౌన్సిలర్ మల్లాది వాసు, నాయకులు పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడలో సోమవారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి ఘనంగా జరిగింది. అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో గణపతి పూజ నిర్వహించిన అనంతరం 12మంది స్వాములకు ఇరుముడి కట్టగా.. వారు శబరిమలైకు బయలుదేరారు. కార్యక్రమంలో గురుస్వామి రామక్రిష్ణ, వెంకటి, సైదులు, శ్రీను, భాస్కర్, ఉత్తేజ్ పాల్గొన్నారు.

క్రీస్తు ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలో సోమవారం క్రీస్తు ఆలయాన్ని డోర్నకల్ బిషప్ కె.విజయ పద్మారావు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఫాదర్ ప్రార్థనలు చేసి మాట్లాడారు. క్రైస్తవులు సోదరభవంతో మెలగాలని తెలిపారు. రాబోయే క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలకు దాతల సహకారంతో జమలాపురంలో రూ.50లక్షలతో చర్చి నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు ఖమ్మం కేఎస్ఆర్ గ్రానైట్స్ యాజమాని తుళ్లూరి కోటేశ్వరరావు – నిర్మల కుమారి దంపతులు, పాస్టేట్ చైర్మన్ క్లైమెంట్ శాంతరాజు, ఇన్‌చార్జ్ రవిరత్నరాజు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రంగారావు జన్మదిన వేడుకలు

వైరా: పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు జన్మదిన వేడుకలను సోమవారం వైరాలో ఘనంగా నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కట్ల రంగారావు నివాసంలో కేక్ కట్ చేసి రంగారావును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు నాగేశ్వరరావు, ప్రసాద్, లక్ష్మణ్, పుల్లయ్య, రాములు, దుర్గాప్రసాద్, మహేష్, కృష్ణార్జునరావు, కట్లనాగరాజు, సంతోష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత అభిమాన సంఘం ఆధ్వర్యంలో రంగారావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో భాస్కర్‌రావు, ప్రవీణ్, రవి, రాము, రత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన కరువు

తల్లాడ: తల్లాడ తహసీల్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండలంలోని తహసీల్‌లో నిర్వహించే ప్రజావాణిలో పలు శాఖాధికారులు పాల్గొంటారు. అయితే.. ఒకటి రెండు శాఖలు మినహా మిగిలిన అధికారులందరూ హాజరైనప్పటికీ ఒక్క దరఖాస్తు కూడా రాలేదని ఇన్‌చార్జ్ తహసీల్దార్ వనజ తెలిపారు. దీంతో అధికారులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వేచి చూసి తిరిగి వారి కార్యాలయాలకు వెళ్లారు. గత నెలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తల్లాడలో ప్రజావాణి కార్యక్రమానికి హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. అయినా ఇప్పటివరకు ఏఒక్క అధికారి కూడా హాస్టల్‌కు కానీ.. పాఠశాలలకు కానీ వెళ్లిన దాఖలాలు లేవు. ఇక ప్రజలకు సరైన సమాచారం లేక ప్రజావాణికి రావడం లేదని తెలుస్తుండగా, ఇకనుంచి ప్రజలకు ముందుగానే సమాచారమిస్తామని తహసీల్దార్ తెలిపారు.

దరఖాస్తులు స్వీకరణ..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు తమ తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీఓ సురేందర్, ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృష్ణశ్రీ, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు, విద్యుత్ ఏఈ అనూష, తదితరులున్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతమైన జీవనం

కారేపల్లి: ఆధ్యాత్మికతతో ప్రశాంతమైన జీవనం సిద్ధిస్తుందని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం కారేపల్లిలోని సింగరేణి కమ్యునిటీహాల్‌లో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి మహాపీఠం వద్ద అయ్యప్ప మాలాధారులకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీవీరప్రతాప్ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సీఐ తిరుపతిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉమాశంకర్, మనియార్, శ్రీనివాసరావు, హనీఫ్, సుధాకర్, యాకూబ్ అలీ, తాజుద్దీన్, వెంకన్న, గురుస్వాములు సారయ్య, శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేయొద్దు..

కారేపల్లి: సోషల్ మీడియాలో నిరాధారమైన పీడీఎఫ్ వార్తలను పోస్టు చేస్తూ, అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తే సహించేది లేదని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సింగరేణి తహసీల్దార్ సంపత్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి మండలంలో కల్యాణలక్ష్మికి సంబంధించి, సింగరేణి రెవెన్యూ కార్యాలయంలో అవినీతి జరిగిందని, కొంత మంది వ్యక్తులు ఎలాంటి ఆధారాలు లేకుండా, అసత్య ఆరోపనలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారన్నారు. ఇది సరైంది కాదని, ఏ ప్రభుత్వ పథకమైనా వివిధ దశలో పరిశీలన జరిగిన తర్వాతనే తమ వద్దకు వస్తాయని, నిబంధనల మేరకు ఉన్న వాటిని ఫార్వర్డ్ చేస్తామని తెలిపారు.

సన్మానం

వేంసూరు: వేంసూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివి బీఎస్ఎఫ్ జవాన్‌గా ఎంపికైన పూర్వ విద్యార్థి షేక్.సాదిక్ ను సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సాదిక్‌ను ఆదర్శంగా తీసుకొని క్రమ శిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

క్రీడాకారులకు బహుమతులు అందజేత

బోనకల్: ఇటీవల గ్రామీణ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సోమవారం ఆళ్లపాడు ఉన్నత పాఠశాలలో ఎస్సై మధుబాబు బహుమతులు అందజేసి మాట్లాడారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు కందుల పాపారావు, భాగం నాగేశ్వరరావు, తోటకూరి వెంకటేశ్వర్లు, బుంగా నరేష్, షేక్ నాగుల్‌మీరా, మరీదు బరకయ్య తదితరులు పాల్గొన్నారు.

22నుంచి పద్యపఠన పోటీలు

మధిర: ఈ నెల 22న మధిర పట్టణంలోని టీవీఎం పాఠశాలలో.. విద్యార్థులకు హరిచంద్ర నాటకంలోని పద్య పఠన పోటీలు నిర్వహించనున్నట్లు సుమిత్ర యూత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు, ప్రముఖ రంగస్థల కళాకారులు చిలివేరు శాంతయ్య తెలిపారు. సత్య హరిచంద్ర నాటక రచయిత బలిజేపల్లి లక్ష్మీకాంతకవి 143వ జయంతి సందర్భంగా నిర్వహించే ఈ పోటీలకు సుమిత్ర యూత్ అసోసియేషన్ మధిర, చందాల కేశవ దాసు కళాపరిషత్ ఖమ్మం వారు భట్టిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కళలతో సామాజిక చైతన్యం వస్తుందని, కళాకారులను ప్రోత్సహించాలని కోరారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



చింతకాని: తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు

చింతకాని/బోనకల్: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం మండలాధ్యక్షుడు పూర్ణయందర్‌రావు డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతుభరోసా అమలు చేయాలనే డిమాండ్‌తో సోమవారం తహసీల్, వ్యవసాయ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలుకాకపోగా, రైతుభరోసా అందకపోవడంతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించాలన్నారు. సంఘం, సీపీఐ నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, కూచిపూడి రవి, పావులూరి మల్లికార్జున్‌రావు, పగిడిపల్లి ఏసు, తాళ్లూరి యాదగిరి, పదిమెల వెంకటనర్సయ్య, గోగుల ఆది, బాలాజీరావు, నక్కనబోయిన కృష్ణ, పెరిక ప్రభాకర్, రాయల గోవిందరావు, జానకీరాములు పాల్గొన్నారు. అలాగే, సీపీఎం అనుబంధ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యాన కూడా తహసీల్ ఎదుట ధర్నా చేశారు. నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మడుపల్లి గోపాలరావు, రాచబంటి రాము, వత్సవాయి జానకీరాములు, మద్దిని బస్వయ్య, పులియజ్ఞనారాయణ, గడ్డం రమణ, కాటబత్తిన వీరబాబు, నన్నక కృష్ణమూర్తి, లింగం ప్రభాకర్, రామారావు, ఆనందరావు, పవన్ పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు..

వైరా/ఏన్కూరు/కొణిజర్ల/కారేపల్లి: ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టొద్దని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్‌కుమార్, రావి శివరామకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, సీపీఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రా బాబు డిమాండ్ చేశారు. సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా, ఏన్కూరు, కొణిజర్ల, కారేపల్లి లోని స్థానిక తహసీల్, సొసైటీ కార్యాలయల ఎదుట సోమవారం ధర్నా నిర్వహించి మాట్లాడారు. 1262 వడ్లను కొనుగోలు చేయడం లేదని, తేమశాతం తక్కువగా ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, రైతుసంఘం నాయకులు మాదినేని వెంకన్న, బోగినబోయిన నాగేశ్వరరావు, నరసింహారావు, మురళి, బాలకృష్ణ, బసవయ్య, పీవీరావు, స్వర్ణ రమేష్, తోటపల్లి సీతారాములు, తండు సోమయ్య, గడల శ్రీను, కొమ్మినేని వెంకయ్య, సైదులు, బాబు, కేశవులు, పుల్లయ్య, రామారావు, రజాక్, వెంకటేశ్వర్లు, కృష్ణ, రామకృష్ణ, ముత్తయ్య, రాఘవరావు, అశోక్, కొండ, కుమార్, వెంకటేశ్వర్లు, రవి, ఉంగరాల సుధాకర్, తాతా వెంకటేశ్వర్లు, సుధాకర్, మోహన్‌రావు, మాంగు, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

తరుగు ఇస్తేనే కాంటా



అధికారులకు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

వేంసూరు: ప్రభుత్వం ఏర్పాటు చేసిన సొసైటీ, ఐకేపీ కేంద్రల్లో 40 కేజీల బస్తాకు 2 కేజీల తరుగు ఇస్తేనే కాంటా వేస్తామని మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలంగాణ రైతు సంఘం నాయకుడు కొత్త సత్యనారాయణ అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డేలో వినతిపత్రం అందించి మాట్లాడారు. మండలంలో సాంబరకాన్ని కూడా 1262 ధాన్యంగా చూపడంతో పాటు.. రెండుకేజీలు తరుగుతీస్తేనే కాంట వేస్తామంటున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి కాంటాలు లోడింగ్ వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జగన్‌మోహన్‌రావు, అప్పారావు, సత్యనారాయణ, చెన్నయ్య, భాస్కర్‌రావు, నాగరమేష్ పాల్గొన్నారు.



వైరాలో తహసీల్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ, రైతు సంఘం నాయకులు

ధనుర్మాస వ్రత దీక్షలు ప్రారంభం



ధనుర్మాస పాశురాన్ని వివరిస్తున్న నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యస్వామి

సత్తుపల్లిరూరల్: మండలంలోని రేజర్లలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం, బేతుపల్లి శ్రీవేణుగోపాలస్వామి దేవాలయాలలో సోమవారం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యాన భక్తులు ధనుర్మాస వ్రత దీక్షలు, శ్రీకృష్ణ దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకృష్ణ పరమాత్మ జగద్గురు అని లోకంలో మనిషి ఈ సంసార బంధం నుంచి విముక్తుడు కావటానికి మార్గాన్ని చూపించింది శ్రీకృష్ణుడేనని వివరించారు. ఎక్కడైన ఎవరైన బాధపడుతుంటే ఓదార్చేవారు దొరకటం కష్టమని.. కానీ శ్రీకృష్ణుడు నీవు ఏడవకు నా మీద బాధ్యత వదలిపెడితే నీ భారాన్ని కూడా నేనే మోస్తానని భగవద్గీతలో చెప్పారని వివరించారు. ఇంకా ఐదు రోజుల వరకు ధనుర్మాస మాల దీక్షలు చేపట్టవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మందపాటి కేశవరెడ్డి, నున్నా రాంబాబు, గజేందర్‌రావు, ఎల్లయ్య, ఒగ్గు పుల్లారెడ్డి, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, వెంకటరామిరెడ్డి, వసంతలక్ష్మి, గొర్ల శ్రీనివాసరెడ్డి, కృష్ణస్వామి పాల్గొన్నారు.

గీతా మందిరంలో వేంకటేశ్వర దీక్షలు..



గీతాజ్ఞాన మందిరంలో దీక్షలు చేపడుతున్న భక్తులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పట్టణంలోని శ్రీగీతాజ్ఞాన మందిరంలో గల శ్రీపార్థసారధి స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా సోమవారం శ్రీవేంకటేశ్వర శరణాగతి దీక్షలు, శ్రీకృష్ణ దీక్షలను భక్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ధనుర్మాస పాశురాన్ని అర్చకులు కృష్ణచైతన్య వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గుడివాడ వెంకటేశ్వరరావు, తిరునగరి వెంకటనర్సయ్య, కొత్తూరు రాజా, కొనుకళ్ల శంకర్‌రావు, శారద, నరుకుళ్ల సత్యావతి పాల్గొన్నారు.

సీపీఐ ప్రదర్శనను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న జితేందర్‌రెడ్డి

చింతకాని: సీపీఐ శత జయంతి సందర్భంగా ఈ నెల 26న ఖమ్మంలో నిర్వహించే పార్టీ భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఖమ్మంలో భారీ ప్రదర్శన, రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ శత వసంతాల సందర్భంగా గ్రామాల్లో పార్టీ పతాకావిష్కరణ చేయాలని సూచించారు. ఈ నెల 30న శత జయంతి రాష్ట్ర స్థాయి ప్రారంభ సభ నల్గొండలో ఉంటుందన్నారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోవిందరావు, రవీంద్రబాబు, మండల కార్యదర్శి మల్లికార్జున్‌రావు, జిల్లా సమితి సభ్యుడు రవి, ఏసు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా 22వ మహాసభలను..



మాట్లాడుతున్న మాదినేని రమేష్

కల్లూరు: సత్తుపల్లిలో ఈ నెల 18,19 తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా 22వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. కల్లూరులోని చింతలపూడి జగ్గయ్య భవన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 18వ తేదీన సత్తుపల్లిలో ఉదయం 9 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి సభాప్రాంగణం సిద్దారం రోడ్ లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ వరకు మహా ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, డివిజన్ కమిటీ సభ్యుడు కృష్ణార్జునరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

ఏన్కూరు: ఈ నెల 17న చలో హైదరాబాద్ కమిషనర్ ముట్టడికి కార్మికులందరు కదలి వచ్చి జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. ఎంపీడీఓ రికార్డ్ అసిస్టెంట్ అన్నపూర్ణకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనం రూ.26,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గాంధీ, ముత్తలరావు, బిక్షమయ్య, రాములు, కాటయ్య తదితరులు పాల్గొన్నారు.